పాఠశాలలకు చేరిన పాఠ్యపుస్తకాలు

ఎమ్మార్సీలో పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎంఈవో

కల్వకుర్తి రూరల్, జూన్ 10: కల్వకుర్తి పట్టణంలోని ధ్యాప గోపాల్‌రెడ్డి సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన పాఠ్యపుస్తకాలను ఎంఈవో బాసునాయక్ పంపిణీ చేశారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే విద్యార్థులకు అందజేయనున్నట్లు ఎంఈవో తెలిపారు. కల్వకుర్తి మండలంలోని పాఠశాలలకు దాదాపు 70శాతం పాఠ్యపుస్తకాలు సరఫరా చేశామని, రెండో విడుతలో మిగతా 30శాతం పుస్తకాలు రానున్నట్లు తెలిపారు. త్వరలోనే పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను పాఠశాలలకు పంపిణీ చేస్తామని ఎంఈవో తెలిపారు.

తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం

విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్ట్‌లు అందజేస్తున్న జిల్లా తైక్వాండో అధ్యక్షుడు శ్రీను

నాగర్‌కర్నూల్‌టౌన్, జూన్ 10: జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో తైక్వాండో విద్యార్థులకు కలర్ బెల్ట్ టెస్ట్‌ను సోమవారం నిర్వహించారు. విద్యార్థులు కిక్స్, పంచెస్, పుంసే, వివిధ విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి బెల్టులు, సర్టిఫికెట్లు గెలుపొందారు. విద్యార్థులు నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, తాడూరు మండలాల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా తైక్వాండో అధ్యక్షుడు శ్రీను చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచి తైక్వాండో, మార్షల్ ఆర్ట్స్‌లాంటి విద్యలు ప్రతిఒక్కరూ నేర్చుకోవాలని, వారి ఆత్మరక్షణకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అమ్మాయిలకు ముఖ్యంగా సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో తైక్వాండో జనరల్ సెక్రెటరి మాస్టర్ రవికుమార్, జిల్లా తైక్వాండో ట్రెజరర్ స్వాతి, మాస్టర్లు రామకృష్ణ, వెంకటస్వామిలు ఉన్నారు.

మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

చారకొండలో వివరాలు సేకరిస్తున్న అధికారులు

చారకొండ, జూన్ 10: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు తాగునీటి సక్రమంగా అందించే లక్ష్యంతో గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో మిషన్‌భగీరథ పథకంపై నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతుందా.. వచ్చే నీరు సరిపోతుందా అనే విషయాలు తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాగునీటి సమస్యలపై ప్రతిఇంటికీ వెళ్లి సమగ్రమైన వివరాలు సేకరించాలని పంచాయతీ కార్యదర్శి గణేశ్‌కు సూచించారు. సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీవో వెంకటేశ్ పాల్గొన్నారు.

పాపగల్‌కు బస్సు సౌకర్యం

పాపగల్‌లో బస్సుకు పూజ చేస్తున్న గ్రామస్తులు

తాడూరు, జూన్ 10: మండలంలోని సిర్సవాడ, పాపగల్, ఆవంచ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు కల్వకుర్తి డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజల విజ్ఞప్తి మేరకు కల్వకుర్తి డిపో అధికారులు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించారు. కల్వకుర్తి నుంచి మాదారం, సిర్సవాడ, పాపగల్, నేరళ్లపల్లి, ఆవంచ గ్రామాల మీదుగా జడ్చర్లకు రెండు ట్రిప్‌లు, కల్వకుర్తి నుంచి పాపగల్ వరకు రెండు ట్రిప్‌లు బస్సు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు అనుమతులు ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఇంతకుముందు బస్సు నడిచేదని, ఆరు నెలలనుంచి బస్సు నడపక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులకు తెలియజేయడంతో సోమవారం నుంచి బస్సు ఏర్పాటు చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & DOB
I, CHAVVA YADAIAH, S/o. Chavva Narasimha, R/o. H.No. 6-45, Budharam Village, Gopalpet Mandal, Wanaparthy Dist., Telangana. I am Changing My Name from CHAVA YADAGIRI, S/o. C.Narasimloo to CHAVVA YADAIAH, S/o. Chavva Narasimha.
My Date of Birth is 01-07-1971.

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

•కలెక్టర్ ఉదయ్‌కుమార్

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జూన్ 10: ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఉదయ్‌కుమార్ సూచించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం సోమవారం కలెక్టరేట్‌లో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 14 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో కలెక్టర్లు ఉదయ్‌కుమార్, కుమార్‌దీపక్, సీతారామారావు నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదేపదే రాకూడదని, అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో సమస్య పూర్వాపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం ఉంటుందన్నారు. ప్రజావాణికి అన్నిశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ సమస్యలపై 7 ఫిర్యాదులు, డీపీవో, ఆర్‌డబ్ల్యూవో, వెటర్నరీ, ఎంపీడీవో, ఏడీఎస్ఎల్ఆర్, డీఈవో, లేబర్ ఆఫీస్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రేపు లక్కీడిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక

నాగర్‌కర్నూల్, జూన్ 10: జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు బెస్ట్ అవెలబుల్ స్కూళ్లలో ప్రవేశాలకు ఈనెల 12వ తేదీన లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాంలాల్ ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి బెస్ట్ అవెలబుల్ స్కూల్స్ పథకం కింద డేస్కాలర్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో 1వ తరగతిలో డే స్కాలర్స్‌గా ప్రవేశం కోసం, 5వ తరగతిలో రెసిడెన్షియల్ ప్రవేశం కోసం కలెక్టర్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన ఉదయం 11గంటలకు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో లక్కీడీప్ ద్వారా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు సకాలంలో హాజరు కావాలని కోరారు. 1వ తరగతిలో 90 సీట్లు, 5వ తరగతిలో 88 సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

చారకొండ, జూన్ 10: మండలంలోని సిరుసనగండ్ల, రామచంద్రాపురంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు నారాయణ్ సందీప్‌రెడ్డి, ధ్యాప కొండల్‌రెడ్డి, కల్లు సురేందర్‌రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ డీఈ శ్రీధర్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామాలకు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, అధికారులకు చెప్పిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. చిన్నపాటి వర్షం వస్తే కూడా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారని డీఈ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన డీఈ వెంటనే ఏఈ జానకిరాంనాయక్‌కు ఫోన్ చేసి ఆయా గ్రామాలకు విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

మాదక ద్రవ్యాలపై ప్రత్యేక నిఘా

చారకొండ, జూన్ 10: మాదకద్రవ్యాలతో యువత చెడు దారిన పడుతున్నారని, మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఎస్సై రాజశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా ప్రజలు, యువతకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో యువత మత్తు పదార్థాలకు బానిసగా మారి అనారోగ్య బారిన పడుతున్నారని చెప్పారు. గంజాయి, గుట్కాలు తదితర మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపడంతోనే అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపొద్దని చెప్పారు. మండలంలో ఎవ్వరైనా అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని అన్నారు.

సారా పట్టివేత: కేసు నమోదు

కల్వకుర్తిరూరల్, జూన్ 10: ప్రభుత్వం నిషేధించిన సారాను తయారుచేసినా విక్రయించినా, రవాణా చేసినా చట్టరీత్యా చర్యలు తప్పవని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని తర్కిలల్ తండాకు చెందిన సుక్యా తండా నుంచి బైక్‌పై పదిన్నర లీటర్ల సారాను తరలిస్తుండగా అదుపులోకి తీసుకని అతడిపైన కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ పేర్కొన్నారు. కల్వకుర్తిని సారారహిత ప్రాంతంగా తీర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

డబుల్ బెడ్రూం ఇండ్లు అందజేయాలి

కల్వకుర్తిరూరల్, జూన్10: పట్టణలంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ ఇబ్రహీంకు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని నిర్మించిన డబుల్ బెడ్రూంలను లబ్ధిదారులకు అందించకపోవడంతో ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని, ట్యాంకులు, డోర్లు శిథిలావస్థకు చేరకున్నాయని వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి లబ్ధిదారులకు ఇప్పించాలని తాసీల్దార్ ఇబ్రహీం, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్‌కు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిని అందించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తదితరులు ఉన్నారు.

పోలీస్ ప్రజావాణికి 14 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్, జూన్ 10: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 14 ఫిర్యాదులు అందాయి. ఈసందర్భంగా అదపు ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికై ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల్లో న్యాయం చేయాలంటూ 2, భూ పంచాయతీకి సంబంధించి 10, ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన 2 ఫిర్యాదులు అందాయి.

ఫిర్యాదును స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ రామేశ్వర్

నిర్ణీత సమయంలో సాగు చేయాలి

వంగూరు, జూన్ 10: రైతులు నిర్ణీత సమయంలో పంటలను సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైవీ ఫంక్షన్ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు డీఏవో చంద్రశేఖర్, కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి హాజరై రైతులకు వానకాలంలో చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. వానకాలంలో పత్తి, వరిసాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రమ్‌సీడర్‌తో వరి సాగు, పీఎస్‌బీ లాభాలు, ఎరువుల యాజమాన్యాలు, వరిలో కలుపు నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఏవో తనూజతో పాటు ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డీఏవో చంద్రశేఖర్

బోరుమోటరుకు మరమ్మతులు

అచ్చంపేట రూరల్, జూన్ 10: మండలంలోని సింగారంలో నాలుగు రోజులుగా నీళ్లు బంద్ కావడంతో తాగునీటి కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 'సింగారంలో వాటర్ బంద్' అనే శీర్షికన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుబాబు సింగారం గ్రామానికి చేరుకొని వాటర్‌ట్యాంక్ ప్రధాన మోటరును మరమ్మతులు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు పూర్తయ్యాయని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మోటరును మరమ్మతు చేస్తామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు 'నమస్తే తెలంగాణ' దినపత్రికకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

పనులను పర్యవేక్షిస్తున్న ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మధుబాబు

పాఠశాలలకు పాఠ్య, నోట్ పుస్తకాలు పంపిణీ

కోడేరు, జూన్ 10: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు అవరమైన పాఠ్య, నోట్ పుస్తకాలను విద్యాశాఖ అధికారులు సోమవారం పంపిణీ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలకు గానూ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఉర్దూమీడియం పాఠశాల వద్ద కోడేరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ విజయలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ నాగేశ్, ప్రధానోపాధ్యాయులు కురుమయ్య పాల్గొన్నారు.

యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ

పెద్దకొత్తపల్లి, జూన్ 10 : మండలకేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో పాఠశాలలకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను సోమవారం ఎంఈవో చంద్రుడు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు విద్యతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12న పాఠశాలలు ప్రారంభించిన రోజు విద్యార్థులకు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ బడిబయటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, సీఆర్‌పీలు రమేశ్‌రెడ్డి, ఈశ్వర్, శివ, ఏపీఎం అరుణ, మాన్యా నాయక్ పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న అధికారులు

స్కూల్ యూనిఫాంల పంపిణీ

కల్వకుర్తి రూరల్, జూన్ 10: కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయబడిన స్కూల్ యూనిఫాంలను ఐకేపీ ఏపీఎంలు శ్రీనివాసులు, సహదేవ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మొదటి దశలో ప్రతి విద్యార్థికి ఒక యూనిఫాం చొప్పున 2,600 మంది విద్యార్థులకు ఇచ్చేందుకు సిద్ధం చేసి పాఠశాలల హెచ్ఎంలకు పంపిణీ చేశారు.

సివిల్ సప్లయ్ హమాలీలకు రేట్ల ఒప్పందం చేయాలి

నాగర్‌కర్నూల్, జూన్ 10: సివిల్ సప్లయ్‌లో పనిచేస్తున్న హమాలీలకు రేట్ల ఒప్పందం గడువు ముగిసి ఆరునెలలు కావస్తున్నా నేటికీ కొత్త రేట్ల ఒప్పందం చేయకపోవడం దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు పాలడుగు సుధాకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం సివిల్‌సప్లయ్ హమాలీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సివిల్ సప్లయ్, జీసీసీ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, బయోమెట్రిక్ విధానంతో పెరిగిన పని బరానికి అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు రూ.26 నుంచి 35కు పెంచాలని పౌరసరఫరాల సంస్థలు అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను జీసీసీ హమాలీలకు వర్తింపజేయాలని కోరారు. పీఎఫ్ అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గత వేతన ఒప్పందంతో అంగీకరించిన ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 60ఏండ్లు పైబడిన హమాలీ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని ఎంఎల్ఎస్ పాయింట్లలో స్వీపర్ల కనీస వేతనం రూ.10వేలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు రూ.20వేల నుంచి 30వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బాలయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనువాసులు, పర్వతాలు, ఉపాధ్యక్షుడు పర్వతాలు, సివిల్ సప్లయ్ యూనియన్ నాయకులు యాదయ్య, గంగయ్య, చంద్రయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, జూన్ 10: ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు-2025కోసం ఆగస్టు 31వ తేదీలోగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి రాజేశ్వరి ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బాలబాలికలకు అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. 5-18ఏండ్ల లోపు పిల్లలు అర్హులని తెలిపారు. నూతన విభిన్న, సృజనాత్మక ఆవిష్కరణలు, సామాజిక సేవా, పాండిత్యం, కవితలు, కథలు, క్రీడలు, కళలు, సంస్కృతిక కళలు వంటి వాటిలో ప్రావీణ్యం ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులు ఆన్‌లైన్‌లో https://awards.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఆగస్టు 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేశారు.

విత్తనాల శాంపిళ్లు సేకరణ

తిమ్మాజిపేట, జూన్ 10: మండలంలో సోమవారం పలు విత్తనాల దుకాణాల నుంచి మండల వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ విత్తనాల శాంపిళ్లను సేకరించారు. దుకాణాల్లో విక్రయిస్తున్న పలు కంపెనీలకు సంబంధించిన విత్తనాలను తీసుకుని, వాటి నాణ్యత పరీక్ష కోసం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపనున్నట్లు ఏవో తెలిపారు. ఆయన వెంట ఎఈవో సాయిరాం ఉన్నారు.

అందుబాటులో డీఏపీ ఎరువులు

లింగాల, జూన్ 10 : వానకాలంలో సీజన్‌లో రైతులు విత్తనాలు విత్తుకోవడానికి స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో డీఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని చైర్మన్ హన్మంత్‌రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.1,350 ప్రకారం అందిస్తామన్నారు. అవసరమైన వారు ఆధార్ కార్డు, పట్టా పాసుపుస్తకం జిరాక్స్ కాపీలతో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వ్యక్తి అదృశ్యం:కేసు నమోదు

తిమ్మాజిపేట, జూన్ 10: మండలంలోని పుల్లగిరి పంచాయతీకి చెందిన ఒక వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు బోరగడ్డ తండాకు చెందిన ముడావత్ శంకర్ (35) హైదాబాద్‌లో పనిచేసుకుంటూ జీవించేవాడు. సుమారు నెలన్నర కిందట తండాలో ఉండే తన తల్లిని చూడడానికి వచ్చి, గతనెల 6న తిరిగి హైదరాబాద్ వెళ్తున్నానంటూ కనిపించకుండా పోయాడు. మే 31 శంకర్ తల్లి మృతిచెందినా అతను రాకపోవడంతో, అనుమానం వచ్చిన అతని సోదరులు ఆచూకీ కోసం ప్రయత్నించగా అదృశ్యమైన విషయం తెలసింది. దీనిపై అతని సోదరుడు సురేశ్ తిమ్మాజిపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృతి

కోడేరు, జూన్ 10: ఊరకుక్కల దాడిలో ఐదు గొర్రెపిల్లలు మృతి చెందగా మరో మూడు గాయపడిన ఘటన మండలంలోని నర్సాయపల్లి శివారులో సోమవారం చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం కోడేరు మండల నర్సాయపల్లికి చెందిన కురుమయ్యకు 120 గొర్రెలు ఉండగా రోజు మాదిరిగానే 14 గొర్రె పిల్లలను గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో ఇనుప వలలో ఉంచి మిగతా గొర్రెలను మేత కోసం తీసుకెళ్లారు. గొర్రె పిల్లలు ఉన్న ఇనుప వలలోకి ఊర కుక్కలు దూరి ఐదు గొర్రె పిల్లలను కొరి చంపేశాయి. మారో మూడు గొర్రె పిల్లలను తీవ్రంగా గాయపర్చాయి. గాయపడిన గొర్రెపిల్లలను బతికే పరిస్థితి లేదని వారు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

స్వీపర్లను ఏర్పాటు చేయాలి

కల్వకుర్తి రూరల్, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లను(స్కావెంజర్లను) ఏర్పాటు చేయాలని జీహెచ్ ఎంల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవులు సోమవారం ప్రకటనలో కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు లేక చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని రెగ్యులర్ స్కావెంజర్లను నియమించడంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు కేవలం 70శాతం మాత్రమే పాఠ్యపుస్తకాలు సరఫరా చేయబడ్డాయని వందశాతం పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

మహేంద్రనాథ్ సేవలు మరువలేనివి

అచ్చంపేట టౌన్, జూన్ 10 : మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని, ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అచ్చంపేట ఆర్డీవో మాధవి అన్నారు. పట్టణంలో మహేంద్రనాథ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్లమల ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, ఐటీఐ నెలకొల్పేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మస్తాన్, నాసరయ్య, విజయ్ మోహన్, బాలకిష్టయ్య, మహేశ్, రవి, మహబూబ్ అలీ, అనీల్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సౌట కాశీం, సర్పంచులు మనోహర్, గణేష్, నాయకులు కొండల్, సత్యనారాయణ, రమేశ్, నాగరాజు, ఖలీల్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా మహేంద్రనాథ్ జయంతి

అచ్చంపేట రూరల్, జూన్ 10 : అచ్చంపేట అభివృద్ధి ప్రధాత, మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ జయంతిని సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదుట గల మహేంద్రనాథ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్, మాజీ ఎంపీపీ రామనాథం పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కల్వకుర్తి రూరల్, జూన్ 10: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం కల్పిస్తున్నారని హెచ్ఎంలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థుల ఇంటింటికీ తిరుగుతూ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన విద్యతోపాటు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాం, మధ్య